# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

గురువారం | 3 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6




## ఓ.. పనైపోయింది బాబు..!



**గంగాధర, ఏప్రిల్ 2(మనం న్యూస్):** హమ్మయ్య.. ఓ.. పనైపోయింది.. పదవ తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. మార్చి 21 న ప్రారంభమైన ' పది' పరీక్షలు బుధవారం ముగియడంతో విద్యార్థులు ఉత్సాహంగా, ఆనందంగా కనిపించారు. గత 13 రోజులుగా చదువుతో కుస్తీ పట్టి పరీక్షలతో బిజీ బిజీగా గడిపిన విద్యార్థులు పరీక్షలు పూర్తవ్వడంతో ఓ.. పనైపోయింది బాబు.. అంటూ పరీక్ష కేంద్రాల వద్ద కబుర్లు చెప్పుకుంటూ, చిందులు వేస్తూ సంతోషంగా గడిపారు.గురు కులాలలోని హాస్టల్ విద్యార్థులు తల్లిదండ్రులు రాగానే తోటి విద్యార్థులను ఆలింగనం చేసుకుని వారి ఇళ్లకు బయలుదేరారు.



# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

6 లో

సుల్తానాబాద్/ పెద్దపల్లి, మనంన్యూస్

- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- టోకెన్ పద్ధతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి
- ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే జరగాలి
- 24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

## మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలి

- రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్నగౌడ్
- దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

6 లో



మంచిర్యాల,మనంప్రతినిధి

శ్రీసీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు

## పకడ్బందీ ఏర్పాట్లు

6 లో



ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి
కలెక్టర్ పమేలా సత్పతి

జమ్మికుంట ,మనం న్యూస్

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి

సుల్తానాబాద్ ,మనం న్యూస్



6 లో

6 లో



## గుమలాపూర్‌లో కేంద్ర ప్రతినిధుల బృందం పర్యటన

కోరుట్ల, మనం న్యూస్

# కుమారుని మృతి తట్టుకోలేక అంత్యక్రియల్లో శునకం రూపంలో పాల్గొన్న తండ్రి హనుమాండ్లు

- **అయోమయంతో ఆశ్చర్యానికి లోనైన బంధువులు**

**కోరుట్ల ఏప్రిల్ 2 (మనం న్యూస్):** ఆత్మలు క్షోభిస్తాయి తల్లిదండ్రులు చనిపోయాక వారి ఆత్మల రూపంలో ఏదో జంతువు అవతారంలో కూడా వాటి సంతానం బాగుండాలని కోరుకుంటాయి అని మనం కొన్ని సందర్భాల్లో వినడమే కానీ అలాంటి సంఘటనలు ఎక్కడో ఒకచోట మనం తరచుగా చూస్తుంటాం అలాంటి విచిత్రమైన సంఘటన కోరుట్ల పట్టణంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే...





తన కుమారుడు గాంధారి కిషోర్ 14 సం లు చిన్న వయసులో ఉన్నప్పుడు మృతి చెందిన గాంధారి హనుమాండ్లు ఆత్మకు క్షోభించి తన కుమారుడు కూడా తాను చనిపోయినప్పుడు 14 సం లు ఉన్న వయస్సులోనే మృతి చెందడం ఇప్పుడు తన కుమారుడు మృతి చెందిన సమయంలో ఆయన కుమారుని కుమారుడు మనుమడు కూడా 14 సంవత్సరాలు ఉండడం గమనార్హం కుమారుని అర్ధ ఆయుష్షు తో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ తండ్రి శునకం రూపంలో అంత్యక్రియల్లో పాల్గొని అనేక మందిని అయోమయానికి ఆశ్చర్యానికి గురిచేశాడని గ్రామ ప్రజలు అనుకొంటున్నారు. శునకం రూపంలో అంత్యక్రియల్లో పాల్గొనడం కుటుంబ సభ్యులు బంధువుల్లో తీవ్రచర్చాంశానియమైంది. కోరుట్ల పట్టణం ఆరవ వార్డు యకిన్ పూర్ గ్రామంలో గాంధారి హనుమాండ్లు గత 28 సంవత్సరాల క్రితం మృతి చెందాడు ఆయన



కుమారుడు గాంధారి కిషోర్ కుమార్ మంగళవారం మృతి చెందాడు బుధవారం నిర్వహించిన అంత్యక్రియల్లో ఎక్కడి నుండి వచ్చిందో శునకం తెలియదు కానీ ఆయన ఇంటి నుండి శవయాత్రలో పాల్గొని కాటి లో ఉంచిన కిషోర్ కుమార్ శవం పక్కన చాలాసేపు రోదించి అంత్యక్రియల అనంతరం కుటుంబ సభ్యులు బంధువులతో పాటు వాగులో స్నానం చేసి తిరిగి బంధువులతో ఇంటికి చేరి మృతుని కుమారుడు ఇంట్లో దీపం వెలిగించి కూర్చోగానే ఆయన పక్కన కూర్చుని బాధపడి వచ్చిన వారందరినీ బాధతో దగ్గరికి వెళ్లి సాగనంపడం కుటుంబ సభ్యులు బంధువుల్లో తీవ్ర ఆలోచనలు రేకెత్తించాయి. ఈ శునకం అంతకుముందు ఎప్పుడూ చూడలేమని ఇది



ఎక్కడినుండి వచ్చిందో తెలియదు శవయాత్రలో అందరితోపాటు ఇతర శునకాలకు భయపడకుండా గ్రామం చివరి వరకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించి అనంతరం ఇంటికి చేరిన శునకం ఆయన తండ్రి రూపంలోనే వచ్చి ఉంటుందని గ్రామ ప్రజలు బంధువులు అనుకొంటున్నారు. మృతుడు గాంధారి కిషోర్ కుమార్ కు భార్య, ముగ్గురు కుమారులు, తల్లి ఉన్నారు. గాంధారి కిషోర్ కుమార్ విశ్వకర్మ వృత్తిలో వడ్రంగి వృత్తి నిర్వర్తిస్తూ ఇంటికి సంబంధించిన దర్వాజాలు కిటికీలు తయారు చేస్తూ చాలా కష్టపడే తత్వమని భార్యా ముగ్గురు పిల్లలతో ఆనందంగా గడిచిపోయే వారి వైవాహిక జీవితంలోకి చెడు స్నేహం ప్రవేశించి తద్వారా చక్కగా పనిచేసుకొని కిషోర్ కుమార్ ను పనిచేయకుండా మధ్యానికి అలవాటు చేసి అనంతరం దానికి బానిస అయ్యేటట్లు చేయడం వల్లే ఇలా అర్ధాంతరంగా మృతి చెందాడని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తూ రోదించారు. కిషోర్ మృతితో అనాధలైన ముగ్గురు చిన్నారులను వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు



**మెట్ పల్లి, ఏప్రిల్ (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్న బియ్యం కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులుప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ఎ.ఎమ్.సి డైరెక్టర్ నూతల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదన్నారు. గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే పేద ప్రజలు అమ్ముకునే వారిని సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపేకార్యక్రమాన్ని ప్రభుత్వం చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బందిల కృష్ణమూర్తి, పొడేటి రాజేష్ గౌడ్, బందిల ఆనంద్, బండి వినయ్, పప్పుల రాజం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బ్లెస్సికా కు మెడల్, నగదు బహుమతి



- **అభినందించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2(మనం న్యూస్):** మండలంలోని డబ్బా ప్రభుత్వ పాఠశాలలో.8వ తరగతి చదువుతున్న విద్యార్థిని నేమూరి బ్లెస్సికాకు. ప్రతిభ పోటీలలో మెడల్ తో పాటు నగదు బహుమతి రావడంతో. బుధవారం డబ్బా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డబ్బా ప్రభుత్వ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని నేమూరి బ్లెస్సికా కు పి. యం శ్రీ పథకం గురించి జిల్లా పరిషత్ హైస్కూల్ ఇబ్రహీంపట్నం వారు నిర్వహించిన ప్రతిభ పోటీలో డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నేమూరి బ్లెస్సికా 8వ తరగతి ప్రథమ బహుమతి మెడల్ మరియు నగదు బహుమతి 500 ఐదు వందల రూపాయలు పొందిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు తల్లి-తండ్రిలు అభినందనలు తెలియ జేశారు, ఈ కార్యక్రమం లో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నుగుల రమేష్ గారు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి లింగంపల్లి లక్ష్మి , ఉపాధ్యాయులు మండలోజు అశోక్ , అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్ , బొల్లు శంకర్, వేముల నర్సయ్య, డబ్బా అంగన్వాడీ టీచర్ గంగామణి, విద్యార్థిని తల్లి -తండ్రి నేమూరి పద్మదేవయ్య లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ

- **ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం**
- **వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ కూన గోవర్ధన్**



**మెట్ పల్లి, ఏప్రిల్ (మనం న్యూస్)** రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసేందుకు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని, సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేయడం చారిత్రాత్మకమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని బుధవారం ఆయన పట్టణంలోని 13వ వార్డు రేగుంటలో గల రేషన్ షాపులో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 3 కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. అంతే కాకుండా చిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పీజీ కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చతామని తెలిపారు. కాగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్. శ్రీనివాస్, ఎడ్మాల లక్ష్మారెడ్డి ట్రస్ట్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా, ఆర్ఐ ఉమేష్, రేగుంట వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం

**గంభీరావుపేట, ఏప్రిల్ 2 (మనం న్యూస్) :** గంభీరావుపేట మండల కేంద్రంలోప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, తహసిల్దార్ మారుతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం లోనే మొట్ట మొదటి సారి తెలంగాణ రాష్ట్రౌలో మన ప్రజా ప్రభుత్వం లో ఉగాది పండుగ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి ప్రతి పేద మధ్యతరగతి వారికి నిజమైన పండుగను జీవితకాల ఆనందాన్ని నింపిన మన ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం దొడ్డు బియ్యం అందించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలు ఆ బియ్యాన్ని వండుకోవడం కోసం నానా తిప్పలు పడేవారని అన్నం ముద్దలు ముద్దలుగా అవ్వడం వల్ల తినడానికి కూడా పనికిరాకుండా ఉండేవని అన్నారు.కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేద మధ్యతరగతి కుటుంబాలు కూడా డబ్బున్న వారు తినే బిపిటి బియ్యం కడుపునిండా తినే విధంగా ఈ పథకం ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అన్నారు , ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి, ఏఎంసి వైస్ చైర్మన్



పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్లు భూక్య విఠల్, ఎడబోయిన ప్రభాకర్, యండి అజాం,గెరుగంటి రాజనర్స్, ఫాక్స్ డైరెక్టర్లు మల్యాల రాజ్వీర్, రాజేశ్వరరావు, రాగుల అంజిరెడ్డి, మండల యూత్ పార్టీ అధ్యక్షులు గంగి స్వామి, సోషల్ మీడియా (గౌరి) శంకర్, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు కూడెల్లి లక్ష్మణ్, కాశ శ్రీనివాస్, మేడ భాస్కర్, ఓరుగంటి నర్సింలు, మోహన్ నాయక్ ,మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య పార్టీ సీనియర్ నాయకులు పి రాజ మల్లయ్య యాదవ్,ఏశాల వెంకటి బంగ్ల రాజు గౌడ్,జంగం రాజులు, దెశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, బాబు, కుడెల్లి ప్రవీణ్, యుండి హబీబ్, శనిగరం నర్సయ్య గుడికాడ బాలయ్య, గంద్యాడపు లింగం, శంకర్, ఎగదండి మహేష్, వినోద్, తోకల రవి, తో పటు రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

# ప్రమాణాలు పాటించని,అనుమతులు లేని ఆసుపత్రులను మూసేయించండి

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీ పి సీసీ లీగల్ కన్వీనర్ రవితేజ గౌడ్



**సిరిసిల్ల, ఏప్రిల్ 2 ( మనం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలోసరైన అనుమతులు లేకుండా తగిన అర్హత లేని, అద్దె డాక్టర్లతో హాస్పిటల్లను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నరని అలాంటి చాలా దవఖానాలు ప్రైవేట్ యాజమాన్యం లో నడుస్తున్నాయని అట్టి ఆసుపత్రులను మూసివేయించండని కోరుతూ టీపీసీసీ లీగల్ డిపార్ట్మెంట్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, అర్హత లేని అరకొర సిబ్బంది మరియు సదుపాయాలలేమి కొట్టచినట్లు కనిపిస్తున్నాయి, పరిమితికి మించిన పడకలు ఏర్పాటు చేసి, నాసిరకం వైద్యం చేస్తున్న ఆసుపత్రులపై తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఇటీవల ఒకరు ఉదయం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి వస్తే చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించకపోవడం వలన సాయంత్రం గుండెజబ్బుతో మరణించారని తెలిపారు. జీవించే హక్కు రాజ్యాంగం కల్పిస్తున్నందున, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రమాణాలు పాటించని అనుమతులు పొందని సంబంధిత ఆసుపత్రులను తక్షణమే నివారించాలని ఫిర్యాదు చేసారు.

# సెస్ ని బద్నామ్ చేయకండి



- సెస్ చైర్మన్ చిక్కల రామారావు

**సిరిసిల్ల, ఏప్రిల్ 2 ( మనం న్యూస్):** సెస్ చైర్మన్చిక్కాల రామారావు బుధవారం సెస్ ఆఫీసులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ ఎస్ ఐ యూనిట్ల విద్యుత్ కనెక్షన్లను తొలగియించిన సందర్భములో సెస్ బైలా ప్రకారం నడుచుకోవడం జరిగిందన్నారు. సెస్ సంస్థ కి సరిపడే సిబ్బంది లేకున్నా పనిచేస్తున్నామని ఎల్లవేళలా సెస్ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నానని ఈ సందర్భంగా తెలియ తెలిపారు. ఎస్ ఎస్ ఐ యూనిట్ యజమానుల విషయంలో కోర్ట్ ఆర్డర్ని ఫాలో అవుతున్నామని చెప్పారు. ఈ విషయంలో పాలకవర్గం కక్ష సాధింపు చర్యలు ఏమీ ఉండవని తెలిపారు. 162 కోట్ల బకాయిలు ఉన్నాగాని ఎవరిని కూడా ఒత్తిడి చేయడం లేదన్నారు తప్పుడు ప్రచారం మానుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎండి సిబ్బంది పాల్గొన్నారు.

# బేగంపేట తైబజార్ వేలంపాట

**రామగిరి ఏప్రిల్ 02 మనం న్యూస్:** రామగిరి మండలంలోని బేగంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల వారసంత తైబజార్ వేలాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి రత్నాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పది వేయిలు రూపాయల డిపాజిట్ చెల్లించి శుక్రవారం ఉదయం 10.30 జరిగే బహిరంగ వేలం లో పాల్గొనాలని పేర్కొన్నారు. కావున వేలంలో పాల్గొనేవారు షరతులు, నిబంధనలకు లోబడి వేలంలో పాల్గొనవచ్చునని అన్నారు. ఇట్టి కాంట్రాక్టు గడువు 12 నెలలు అనగా (01-04-2025 నుండి 31-03-2026 వరకు) అమలులో ఉంటుందని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా వారసంత వేలం వేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారని నేటి వారసంత వేలం ప్రకటనపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ హర్షం వ్యక్తం చేశారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్... ప్రచారం ప్రారంభం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్

**సైదాపూర్ ఏప్రిల్ 2(మనం న్యూస్):** సైదాపూర్ మండల కేంద్రంలో ఘనంగా జై-బాపు, జై-భీమ్, జై-సంవిధాన్ ప్రచారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' యాత్ర వెన్కేపల్లి గాంధీ చౌక్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ర్యాలీగా తీస్తూ పెద్దయెత్తున నినాదాలు చేస్తూ సైదాపూర్ అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ప్రతీ గడపగడపకి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న ఆలోచన బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించుటకు. మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఇట్టి పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ అన్నారు. ఈకార్యక్రమంలో సైదాపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, గొల్లపల్లి యాదగిరి, వెల్ది రాజు, మీస బీరయ్య, ప్రేమ్ కుమార్, కాశపాక తిరుపతి, జంగ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ న్యదెండ్ల రాజ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి క్రిష్టయ్య ,సీనియర్ నాయకులు, ఉసకోయిల రాఘవులు ,మ్యాకల రవీందర్ , రవి,బొమ్మగాని రాజు , గోపాగోని నవీన్ , కూతురు విధ్వాన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సాయికుమార్,వేముల సురేష్ ,గడ్డం శేఖర్, నిర్ల వెంకట్రాజ్యం, బొల్ల సమ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉడిగే రాజశేఖర్, ఎర్రల శ్రీనివాస్, నెల్లి సదానందం తాళ్ళపెల్లి వెంకటేశం, యండి.చోటేమియా,, బోనగిరి అనిల్, బోడిగే చంద్రమౌళి, బానోతు తిరుపతి నాయక్, తాళ్లపెల్లి అజయ్, రాహుల్, రఘున్ ,సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లా టి.ఎస్.ఎస్సి సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా బింగి సదానందం



**మంచిర్యాల, ఏప్రిల్2 ( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం యువజన విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా బింగి సదానందం ను రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ నియమించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం యువజన విభాగాన్ని బలోపేతం చేయడం కోసం నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం పోరాడగలిగే అంబేద్కర్ భావజాలంతో అభ్యుదయ వాదిగా గతంలో యువజన సమస్యల కోసం ఉద్యమాలు నిర్వహించిన శ్రీరాంపూర్ ఏరియా సుభాష్ నగర్ కు చెందిన బింగి సదానందం ను యువజన విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని అన్నారు . ఈ సందర్భంగా యువజన విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బింగి సదానందం మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు ఎం కమలాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై నర్సింగ్ జిల్లా అధ్యక్షులు టి రాజు మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు జి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలని, తన వంతుగా శక్తిని మించి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం యువజన విభాగాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్మాణంగా బలోపేతం చేస్తూ నియోజకవర్గ మండల మున్సిపాలిటీల కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు.

# బీసీ ల పోరు గర్జన కు వెళ్లిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



**గంభీరావుపేట ఏప్రిల్ 2 ( మనం న్యూస్):** గంభీరావుపేట మండలానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార పర్శ హన్మాండ్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ల ను కేంద్రం ఆమోదించాలని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూబీసీ పోరు గర్జన చేపట్టామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తెలిపారు,ఒక బీసీ సంక్షేమ సంఘం చేపట్టిన సభకు ఒక ముఖ్యమంత్రి తో పాటు 13 రాష్ట్రాల ఎంపీలు 16 రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనడం దేశం లోనే తీవ్ర చర్చనీయాంశం అయిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు,ఫోర్ గర్జన పేరిట న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి భారీ ఎత్తున దాదాపు 400 మంది బీసీ శ్రేణులు పాల్గొనడం ఇక్కడ విశేషం అని అన్నారు,బీసీ పోరు గర్జన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పర్శ హన్మాండ్లు కృతజ్ఞతలు తెలిపారు,ఢిల్లీ లో ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేశ్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు తడుక కమలాకర్ నాయకులు బచ్చు ప్రసాద్,ఇల్లంతకుంట తిరుపతి,శ్రీకాంత్,సబ్బని వేణు,కుసుమ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు,

# పవర్ లూమ్ సమ్మె రెండవ రోజు

- కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ
- సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్



**సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 2(మనం న్యూస్):** ప్రభుత్వ ఆర్డర్ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు వార్పిన్ , వైపని కార్మికులకు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా కూలీ నిర్ణయించి ఇతర సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో చేపట్టిన సమ్మె బుధవారం రెండవ రోజు సందర్భంగా బి.వై నగర్ లోని సమ్మె శిబిరం నుండి బైకు ర్యాలీగా కలెక్టర్ రేటు వరకు చేరుకొని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ఏవోకి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల సత్యం , వైపని నాయకులు ఒగ్గు గణేష్ లు మాట్లాడుతూ మనుషుల మానాల్ని కాపాడి వస్త్రం నేసే నేతన్నల పట్ల ప్రభుత్వం , అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. కార్మికుల ఆత్మహత్యల నేపథ్యంలో కార్మికులకు నిరంతరం ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం చీరల ఆర్డర్ వస్త్రం ఉత్పత్తి ప్రారంభమైనప్పటికీ పవర్లూమ్ , వార్పిన్ , వైపని కార్మికులకు కూలి నిర్ణయించకుండా అన్యాయం చేస్తుందన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సంబంధిత అధికారులతో చర్చలు జరిపించి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి కోడం రమణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండు రమేష్ , వైపని వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్ నాయకులు ఉడుత రవి , సబ్బని చంద్రకాంత్ , భాస శ్రీధర్ , శ్రీకాంత్ , సదానందం , వేణు , తిరుపతి , వెంకటేశ్వర్లు , పోచమల్లు పెద్ద ఎత్తున పవర్లూమ్ , వార్పిన్ , వైపని కార్మికులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రాలో వచ్చిన గవర్నమెంట్



- సొమ్మొకడిది సోకొకడిది
- జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి

**సిరిసిల్ల ఏప్రిల్ 2 ( మనం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం రోజున రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి వచ్చి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాగితాలు తీసుకువచ్చి సన్నబియానికి హెచ్ సి ఏ కి పొంతన లేకుండా ఒక కార్యక్రమానికి వచ్చి ఇంకొక కార్యక్రమం గురించి చెప్పడం విడ్డురంగా ఉంది అని విమర్శించారు లక్కీ డ్రా తీస్తే ఏ విధంగా వస్తుందో అదేవిధంగా అనుకోకుండా మీ గవర్నమెంట్ వచ్చిందని విమర్శంచారు. పది సంవత్సరాల గడిల పాలనను బండి సంజయ్ బద్దలు కొట్టాడని తెలిపారు కిషన్ రెడ్డి గురించి బండి సంజయ్ గురించి అసత్య ఆరోపణలు చేస్తూ కేసీఆర్ కు లింకులు పెడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని అన్నారు కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి గారితో ఎన్నో పనులు చేర్చుకున్నారని అప్పుడు ఈ విషయం తెలియదా అని ఎద్దేవా చేశారు రాను రోజుల్లో మీ పార్టీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోతుందని జోష్యం చెప్పారు చెప్పారు ఈ కార్యక్రమం లో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాంప్రసాద్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రావుల రాజిరెడ్డి ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎనగంటి నరేష్ పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సదానందం ఊరకొండ రాజు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దూడం శివప్రసాద్ పట్టణ కార్యదర్శి సుంకోజు రమేష్ చారి బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రంగ అనిల్ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు అంకారపు రాజు బిజెపి సీనియర్ నాయకులు సందబెని రాజు సిరిసిల్ల వంశీ కోడెమ్ శ్రీనివాస్ సిరిమల్లె మల్లేశం సూరం వినయ్ తాటిపాముల సత్యం మెరుగు శ్రీనివాస్ తవటం రాజలింగం మంచి కట్ల భాస్కర్ కన్న గణేష్ తదితరులు పాల్గొన్నారు

## సందేలా కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రామగిరి, ఏప్రిల్ 2(మనంన్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐఎన్టియుసి ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్ నానమ్మ సందెల కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, కొరకప్పుల తులసిరామ్ గౌడ్, మాదాసి శ్రీనివాస్, తీగల రాయమల్లు, మోహన్,సందేలా పోచమల్లు, కాసార్ల స్వామి, చింతం మహేందర్, సందెల కృష్ణమూర్తి, సందెల శ్రీనివాస్, సందెల రమేష్, రామినేని తిరుపతి, రామినేని రవి, శ్రీధర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**సైదాపూర్ ఏప్రిల్ 2(మనం న్యూస్):** మండలంలోని సర్వాయిపేట కొమ్ము గుట్ట వద్ద హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం చైర్మన్ మార్క అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నినాదాలు చేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మూడు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో సర్వాయి పాపన్న 12,000 మంది సైన్యాన్ని తయారుచేసుకొన్నారని, దక్షిణ భారతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజలను బానిసలుగా చేసుకొని పాలిస్తున్న మొగల్ సామ్రాజ్యానికి ఎదురు తిరిగి తెలంగాణ చత్రపతిగా తొలి బహుజన చక్రవర్తిగా గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి ఏడు నెలల పాటు పాలించి సుమారు 30 సంవత్సరాలు రాజుగా అనేక సంస్థానాలను జయించి బహుజన వర్గాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి,గంపల శ్రీనివాస్,గౌడ సంఘం నాయకులు పచిమట్ల శ్రీకాంత్ గౌడ్,బొమ్మగాని రాజు గౌడ్,బొంగుని శ్రీనివాస్ గౌడ,పూదరి శ్రీనివాస్ గౌడ్, గట్టు రాములు గౌడ్,మార్క రాజు గౌడ్,గోపగోని నవీన్ గౌడ్,పైడిమల్ల తిరుపతి గౌడ్, అనగోని రమేష్ గౌడ్,మామిడి తిరుపతి గౌడ్,రమేష్ యాదవ్, సమ్మయ్య,మార్క తిరుపతి గౌడ్,అనపురం రమేష్ గౌడ్,రాకేష్ గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం సబ్సిడీని పూర్తిగా కేంద్రమే భరిస్తుంది

- **పేదలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిది**
- **బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్**

**రామగిరి, ఏప్రిల్ 2 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమం యొక్క పూర్తి ఘనత శ్రీ నరేంద్ర మోడీ కే దక్కాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. ప్రతి పేదవాడి ఇంట్లో సన్నబియ్యం వండాలి, కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో ఈ సన్న బియ్యం సబ్సిడీని పూర్తిగా కేంద్రమే భరిస్తుందని అన్నారు. ఒక వ్యక్తికి పోసే ఆరు కిలోల బియ్యం లో ఐదు కిలోల బియ్యం సబ్సిడీని కేంద్రమే భరిస్తుందని కేవలం కొద్దో గొప్పో సబ్సిడీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. ఇది అబద్ధం అయితే కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంతో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయం అప్పటినుండి గత ఐదు సంవత్సరాలుగా పేదలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని మరియు రాష్ట్రంలోని గ్రామ గ్రామాన రేషన్ షాపుల వద్ద ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టాలని తప్పకుండా ప్రోటోకాల్ పాటించాలని డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ పాటించని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మారుస్తూ ప్రజలను మోసం చేస్తుందని అందులో భాగంగానే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు అనే పేరు పెట్టి తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, బిజెపి నాయకులు కందుల రమేష్, చిదురాల శివ, నాంసాని మహేష్, గసిరెడ్డి నాగరాజు, మైదా సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ఆర్ఎస్-2020 స్కీం 25 శాతం రాయితీని వినియోగించుకోవాలి

- **మంచిర్యాల కార్పోరేషన్, మున్సిపల్ చైర్మెన్ టి.శివాజీ**



**మంచిర్యాల, ఏప్రిల్2 (మనం న్యూస్ ):** ఎల్ఆర్ఎస్-2020 స్కీ 25 శాతం రాయితీ తేదీని ఈ నెల ఆఖరు వరకు ప్రభుత్వం పొడిగించిందని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని మంచిర్యాల కార్పోరేషన్, మున్సిపల్ చైర్మెన్ టి.శివాజీ బుధవారం కోరారు. ప్రభుత్వం లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తుదారులకు ప్రకటించిన ఈ ప్రోత్సాహం 25 శాతం రాయితీని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని ఈ ప్రోత్సాహం లేఅవుట్ రెగ్యులరైజేషన్ కోరుకునే భూ యజమానులకు ఆర్థిక ఊరటను అందించడానికి ఉద్దేశించబడిందని తెలిపారు .ప్రభుత్వం ఎల్ఆర్ఎస్-2020 కింద ఇప్పటికే వెయ్యి చెల్లించి దరఖాస్తు చేసుకున్న, ఇంకా పెండింగ్లో ఉన్న దరఖాస్తుదారులకు మాత్రమే ఈ రాయితీని ప్రకటించిందని ఈ పరిమిత కాలం రాయితీని, ఈ అవకాశాన్ని పొందడానికి ఈ నెల 31 లోగా ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలన్నారు .ప్రజలకు వస్తున్న కొన్ని అనుమానాలకు అయన మరోసారి వివరణ ఇచ్చారు. ఎల్ఆర్ఎస్ కట్-ఆఫ్ తేదీ 26,ఆగస్ట్,2020 కి ముందు కనీసం 10 శాతం లేఅవుట్ ప్లాట్లు విక్రయించిన భూ యజమానులు, మిగిలిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ సమయంలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు . మరిన్ని వివరాల కోసం మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయాన్ని కార్యాలయ సమయాలలో సందర్శించ వచ్చుని తెలిపారు . కాగా మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో గత నెల గడువు ఆఖరు తేదీ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సమర్పన ప్రజల నుంచి కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఉగాది, రంజాన్ పండుగల రోజుల్లో కూడా ప్రబుత్వ ఆదేశాల ప్రకారం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో ఈ రెండు రోజులు కూడా ప్రజలు దరఖాస్తులను సమర్పించడానికి మంచిర్యాల మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చారు. అక్రమ లేఅవుట్ల, ప్లాట్ల క్రమబద్ధీకరణ కింద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం (పాతవి) 33,371 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం ఈ దరఖాస్తుల ద్వారా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు 10.594 కోట్లరూపాయల ఆదాయం సమకూరింది దరఖాస్తు దారులు 3 వేల 499 మంది ఫీజులను చెల్లించారు. ఇంకా దాదాపు రెండు నుంచి మూడు వేల వరకు దరఖాస్తులు రావాల్సి ఉన్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ గడువు మరో నెల పొడిగించడంతో మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి



**సిరిసిల్ల, ఏప్రిల్ 2(మనం న్యూస్ ) :** సిరిసిల్ల పట్టణంలో బైపాస్ రోడ్ నర్సింగ్ కాలేజ్ ముందు గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా గౌడ కుల సభ్యులు ఆధ్వర్యంలో ఆయన సేవలు గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పిస్తూ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాగౌడ సంఘూ ఉపాధ్యక్షులు సిరిసిల్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధిస్తూ గౌడ జాతి ఐక్యతను నిరూపిస్తూ మన అస్తిత్వాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం సిరిసిల్ల జిల్లా కేంద్రాల్లో గౌడ కుల కమ్యూనిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇది వరకే రాజన్న సిరిసిల్ల జిల్లా లో గౌడ సంఘం కోసం 5 ఎకరాల భూమి కేటాయించడం జరిగిందని ఈ భూమి చెరువు శిఖం భూమి లో, బఫర్ జోన్ లో ఉంది, వర్షాకాలంలో ఈ భూమి పూర్తిగా నీటితో నిండిపోవడం జరుగుతుందని కనుక గౌడ కులస్తులు ఆత్మ అభిమానం దెబ్బ తినకుండా బైపాస్ సమీపం లో మంచి భూమి కేటాయించాలని, అదేవిధంగా అత్యాధునిక అంగులతో గౌడ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి , ఇక్కడే నిరా కేఫ్ సెంటరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగంలో గౌడ కుల జనాభా దామాషా ప్రకారం సమానమైన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని, హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోల్గం నాగరాజు గౌడ్,పులి లక్ష్మి పతి గౌడ్ ,బండి దేవదాస్,నేరళ్ళ శ్రీకాంత్ గౌడ్ గౌడ్ బుర్ర నారాయణ గౌడ్,నర్సాగౌడ్,అంజయ్య గౌడ్,వంగ అనిల్ గౌడ్,బండారి శ్రీనివాస్ గౌడ్,కార్తీక్ గౌడ్ పర్శయ గౌడ్ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఆర్జీ-3 లో క్వార్టర్స్ గోల్ మాల్

- **వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించాలి**



**రామగిరి ఏప్రిల్ 02 మనం న్యూస్:** సింగరేణి ఆర్జీ-3 లో క్వార్టర్స్ గోల్ మాల్ జరుగుతుందని వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించాలని ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ కోరారు. సెంటినరీ కాలనీ సింగరేణి కంపెనీ ఆర్జీ-3 లో క్వాటర్స్ కేటాయింపులో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, సర్వీస్ ఉన్న కార్మికునికి ఇప్పటివరకు క్వార్టర్స్ ఇవ్వలేదని, కొందరు అధికారులు తమకు నచ్చిన వారికి కేటాయిస్తున్నారని, కొన్ని క్వార్టర్స్ బోర్డు మీద పెట్టకుండా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని. కార్మికులు వెళ్లి అడిగితే సస్పెండ్ చేస్తాం, చార్సిటీ ఇస్తాం అని బెదిరింపులకు గురిచేస్తున్నరన్నారు. యూనియన్ నాయకులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని, కార్మికులు కష్టపడి సింగరేణి కంపెనీ ఎంతో లాభాల బాటలు తీసుకు వస్తే కొందరు అధికారులు మాత్రం వారి స్వలాభం కోసం సింగరేణి కంపెనీకి చెడ్డ పేరు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్జీత్రీలో క్వాటర్స్ కేటాయింపు పైన విజిలెన్స్ విచారణ జరిపించాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉదయలక్ష్మిమండల సమైక్య అధ్యక్షురాలిగా గందె రజిత



- **కార్యదర్శిగా కోనేటి సప్న ఎన్నిక**

**చిగురు మామిడి :ఏప్రిల్ 2 (మనం న్యూస్):** చిగురుమామిడి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లో బుధవారం ఉదయలక్ష్మి మండల సమాఖ్య నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షురాలుగా సుందరగిరి గ్రామానికి చెందిన గందె రజిత అధ్యక్షురాలుగా చిరుమామిడి మండల కేంద్రానికి చెందిన కోనేటి స్వప్న కార్యదర్శి గా, కోశాధికారిగా చిరుమామిళ్ల మండలానికి కేంద్రానికి చెందిన గొల్లపల్లి అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలో 36 గ్రామఖ్య సంఘాల నుండి 12 మంది పాలకవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అనంతరం గెలుపొందిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మండల సమైక్య అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని వ్యక్తిగత అభిప్రాయాలు తీసుకోకుండా ఉమ్మడి నిర్ణయాలతో సమస్యను అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు పేర్కొన్నారు గెలుపొందిన అధ్యక్ష కార్యదర్శులకు నూతన కార్యవర్గానికి ఏ పీ ఎం శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గత పాలకవర్గ సభ్యులు గంధ జ్యోతి, సీసీలు సత్యనారాయణ, సంపత్, వెంకటేశ్వర్లు, వెంకట మల్లు మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ర్యాలీ




**చిగురు మామిడి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన జై బాబు,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి చిగురుమామిడి మండల ఇంచార్జ్ గడ్డం విలాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి,బొమ్మనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాచమల్ల రమణయ్య గ్రామంలోని దర్గావద్ద గల మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామంలోని అన్ని వాడలలో పాదయాత్ర చేస్తూ అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకొని అంబేద్కర్ కు పూలమాలవేశారు.అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి,హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అలాగే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తా అనే అంశంపై బలుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ కొరకై సామాన్య హక్కుల కోసం వారి విలువలను కాపాడేందుకు చేసే ఉద్యమమే జై బాపు జై భీమ్ జై సమిదాన్.ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డికి,హుస్నాబాద్ శాసనసభ్యులు,బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశం మేరకు ఈ ప్రాంతంలో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు.జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ తన విధానాలను రూపొందిస్తుందన్నారు.రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు.బీసి కుల గణన,ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని రక్షించాలంటూ భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటదన్నారు.ఈ దేశానికి రక్ష భారత రాజ్యాంగమే అని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి మంత్రివర్యులు బీసీ సంక్షేమ రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు, ఫ్రీ గ్యాస్ సిలిండర్,10లక్షల వరకు ఆరోగ్య బీమా ఈ ప్రాంత రైతుల సుభిక్షం కోసం గౌరెల్లి ప్రాజెక్టు కెనాల్ కోసం విద్య వైద్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుదుబోద్దిన్, ఓరుగంటి భారతీదేవి,పూల లచ్చిరెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబుద్దీన్,ఎస్సీ సెల్ అధ్యక్షులు అందమేకల పరుశురాములు, మండల గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణు,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, బొమ్మనపల్లి గ్రామ ముఖ్య నాయకులు మాచమల్ల కిషోర్, మిట్టపల్లి ఆదర్శ్,కనకవ్వ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భారతీదేవి సింగిల్ విండో,డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,ఠాగూర్ దిలీప్ సింగ్,మడమడకల రాజిరెడ్డి,మల్లికార్జున్ రెడ్డి, కానుగంటి సత్యం రెడ్డి,మొగిలి, చట్ల మొగిలి,బోయిని వంశీకృష్ణ, మాజీ సర్పంచులు వంగర మల్లేశం,శ్రీమూర్తి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వంగ కనకయ్య,పూదరి వేణు, వంటకాల సంపత్ రెడ్డి,కానవేణి శివ,వడియాల సుధాకర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు గోగురి మురార్ రెడ్డి,మర్రి శ్రీనివాస్,జగన్,ఎనగందుల శివ, బట్టు శ్రీనివాస్,కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

# పేదవారి నోట్లోకి ఆనందంగా 5 వేళ్ళు


- **మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**



**కోరుట్ల రూరల్, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** ప్రపంచాన్ని భయానక స్థితిలోకి నెట్టేసిన కరోనా మహమ్మారి లాంటి పరిస్థితుల్లో కూడా పేద మధ్యతరగతి వారు పస్తులు ఉండకూడదని దృఢ సంకల్పంతో ఉచిత బియ్యాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నేడు సన్న బియ్యాన్ని కూడా ఉచితంగా అందజేయడం అభినందనీయమని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ భారత దేశచరిత్రలో పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మండల కార్యదర్శి ఎర్ర రాజేందర్, భాజపా సీనియర్ నాయకులు ఎల్లాల నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోరుట్ల పట్టణం ఆరో అవార్డు యకీన్పూర్ గ్రామంలో రేషన్ షాప్ ఆవరణలో అత్యధిక కేంద్ర వాటాతో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అందిస్తున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ కేంద్రం వద్ద మోదీ ఫోటోకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని ప్రజలందరినీ ఒకే దృష్టిపై కడుపులో దాచుకొని కాపాడుతున్న ప్రధానమంత్రి మోడీ చిరస్మరణీయుడని అలాంటి మహానుభావుడిని కూడా అగౌరవపరిచేలా వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శించే వారు ఉండడం బాధాకరమన్నారు. వాస్తవాలుతెలుసుకోకుండా స్థానిక పార్టీల నాయకులు అడ్డగోలుగా వాగుతున్నారని వారికి కాలమే సమాధానం చెబుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మామిడి మల్లేశం, తిరుపతి రెడ్డి, బైరరాజు, ఒల్లెం మల్లయ్య, శనిగారపు తుకారం, కాశిరెడ్డి నారాయణ, అరికంటి మల్లేశం, శనివారం గంగాధర్, గంగరాజమ్, శనికరపు ఎంకవ్వ, గుగ్గిళ్ళ శ్రీధర్, వేముల వెంకటి తదితరులున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

**చిగురు మామిడి,ఏప్రిల్ 2 (మనం న్యూస్):** చిగురుమామిడి మండల కేంద్రంలో తొలి తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతిని బుధవారం,ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్,తాజ మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి తిరుపతి గౌడ్ పాల్గొని... సర్వాయి పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలుస్తుందని వారు అన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ పాలనలోని అన్యాయాలను ఎదిరించి, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి సామ్రాజ్యవాదంపై తిరుగుబాటు చేశారని.. గోల్కొండను పాలించిన తొలి బహుజన చక్రవర్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మొగల్ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా అనాగరిక వర్గాలను ఐక్యం చేసి ప్రజాస్వామ్య భావజాలాన్ని ప్రచారం చేసిన ఆయన జీవితం నుంచి భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం గౌడ్, మధు మాణిక్యం గౌడ సంఘం అధ్యక్షుడు ముంజ వెంకన్న గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లాఉపాధక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,జిల్లా నాయకులు బుర్ర పరశురాములు గౌడ్, సుందరగిరి గౌడ సంఘం ఉపాధ్యక్షులు కక్కెర లక్ష్మీనారాయణ గౌడ్, మైనార్టీ నాయకులు సర్వర్ పాషా, తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, బూరుగు సంజీవ్ గౌడ్, బండారుపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య గౌడ్, బండారుపల్లి రాయమల్లు గౌడ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, బుర్ర సదానందం గౌడ్, కాటం అనిల్ గౌడ్, బండారుపల్లి తిరుపతి గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, కక్కెర రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా స్వయం శక్తితో ఎదగాలి




**మందమర్రి, ఏప్రిల్ 2 మనం న్యూస్:** మహిళలు ఆర్థికంగా స్వయం శక్తితో ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో అభివృద్ధి చెందాల నిస్త్రీ నిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ పేర్కొన్నారు.జిల్లా సమాఖ్య కార్యాలయం లో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైన డి ఆర్ డి ఓ కిషన్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 2024- 25 ఆర్థిక సంవత్సరం కు గాను స్త్రీనిధి రుణాలు లక్ష్యాలను సాధించినందుకు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించి నందుకు గాను జిల్లాలో గల ఏడు మున్సిపాలిటీ లలో మందమర్రి మున్సిపాలిటీ స్త్రీనిధి ఉత్తమ అవార్డు కు ఎంపిక కావడం జరిగిందని, కొనియాడారు. ఈ అవార్డు ను మందమర్రి పట్టణ సమాఖ్య పదాధికారులైన సంధ్య, రాధలకు మెప్మా టిఎంసి రఘురాం లకు అందించడం జరిగింది. మెప్మా లో ఆర్ పి ల పనితీరు బాగుందని కొనియాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా మహిళలను అన్ని రంగాల్లో ముందుకు రాణించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలను సాధించాలని, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో అందరూ పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ, సంస్థగత నిపుణురాలు స్వర్ణలత, ఏటీఎం లు జిల్లా సమాఖ్య పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు




**శంకరపట్నం, ఏప్రిల్ 2(మనం న్యూస్):** శంకరపట్నం మండలం కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో మండల పరిధిలోని ప్రయాణికులు వివిధ దూర ప్రదేశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంటారన్నారు.వేసవికాలంలో ప్రయాణికులకు ప్రజలకు దాహార్తిని తీర్చేందు చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

- **కమిషనర్ మారుతి హెచ్చరిక**



**కోరుట్ల, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** మున్సిపల్ ప్రత్యేక అధికారి బి. ఎస్ లతఅదనపు కలెక్టర్ జగిత్యాల అదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ ఏ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోనీ కిరాణా షాపులు, బేకరీ ఇతర దుకాణాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 11 వేలరూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని షాపుల యజమానులకు సూచించారు. దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేనిచో ఎస్ డబ్ల్యూఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విడిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, వార్డ్ ఆఫీసర్ జగదీష్, అనిల్, హేమంత్ మున్సిపల్ సిబ్బంది జవాన్లు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారికి ఘనసన్మానం



**రాయికల్, ఏప్రిల్ 02 (మనం న్యూస్):** జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము నాయక్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లు ఘనంగా శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు.జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి గా బాధ్యతలు స్వీకరించిన నుండి జిల్లా విద్యాశాఖను అన్ని రంగాల్లో ముందుండేందుకు అవిరళ కృషి చేస్తుండడంతో, అలాగే పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా,పకడ్బందీగా నిర్వహించిన సందర్బంగా డి. ఈ.వో ను ఘనంగా సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా బాధ్యులు దొంగ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**మంచిర్యాల, ఏప్రిల్2 (మనం న్యూస్):** మంచిర్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సభవత్ మోతిలాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు దుర్గం రాజేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుమలాపూర్‌లో కేంద్ర ప్రతినిధుల బృందం పర్యటన

**మొదటి పేజీ తరువాయి...**

కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన కేంద్ర త్రాగు నీరు పారిశుధ్య మంత్రిత్వ శాఖా అధికారుల పరిశీలనా బృందం బుధవారం జగిత్యాల జిల్లాలోని గుమ్లాపూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ అభివృద్ధి పనులను పరిశీలించటానికి వచ్చారు. ఈ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు పరిశీలనా బృందం వెంట వచ్చారన్నారు. గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు,అలాగే ఇంకుడు గుంతలను, పారిశుధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పట్ల వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.రఘువరన్, కేంద్ర బృంద సభ్యులు కె. శ్రీనివాస్ డిప్యూటీ సెక్రటరీ, సెక్షన్ అధికారి నితిన్ వర్మ , కన్సల్టెంట్ జైపాల్ దక్స్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీవో కృపాకర్, ఎస్బీఎం కన్సల్టెంట్ హరిణి, చిరంజీవి,ఐకేపీ ఏపీఎం శంకర్ ,పంచాయతీ కార్యదర్శిలు శ్రీనివాస్, పృథ్వీ,నరేష్ ఎస్‌హెచ్‌జీ సిబ్బంది, మహిళలు, గ్రామ స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి

**మొదటి పేజీ తరువాయి...**

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ ఎస్ఐ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు, అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యాత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్వారిగా బ్లూకోలట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

# మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

బహుజనుల రాజ్యాధికారం కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అధికారులతో హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బానిస ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోయిని చిలకమ్మ చిత్రపటానికి ఘన నివాళులు



**చిగురు మామిడి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** మండలంలోనిరేగొండ గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, సిపిఐ రేకొండ గ్రామ శాఖ కార్యదర్శి వల్లభాయ్ పటేల్ ల మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పెద్ద కర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ బోయిని చిలకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషముల మౌనం పాటించారు .ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం , సిపిఐ మండల సహాయ కార్యదర్శి అందే చిన్న స్వామి, ఎలకపల్లి పౌల్, ఎస్ కే రఫీ కనకం, నాగయ్య, అంజయ్య, కోడి శ్రీనివాస్, భారత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర విజయవంతం చేయండి



- **కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్ పిలుపు**

**కొత్తపల్లి ఏప్రిల్ 2 మనం న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామానికి విరుద్ధంగా పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమాలను ఖండిస్తూ ప్రజాస్వామ్య రక్షణ కొరకై హై కమాండ్ పిలుపుమేరకు ఏప్రిల్ మూడవ తేదీన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం రూరల్ మండలంలోని, ఫకీర్ పేట్ నగునూర్ గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేయనున్నామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా అల్ఫోర్స్‌లో వార్షికోత్సవ వేడుకలు



**హైదరాబాద్,ఏప్రిల్ 2( మనంన్యూస్):** అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలను 'కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో 'ప్రథమోత్సవ్' పేరుతో నిర్వహించారు.ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకునిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో , ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి భవిష్యత్తులో మరిన్నివిజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంప్రదాయ నృత్యాలు, సాంస్క ృతిక కార్యక్రమాలు,నాటికలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 16 వరకు ఇల్లందకుంట దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు అంతరాయం లేకుండా చూడాలని, అధిక లోటును దృష్టిలో ఉంచుకొని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులు వివిధ మార్గాల ద్వారా వచ్చే అవకాశం ఉన్నందున సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భారీకేడ్లు, లైటింగ్, తాగునీటి సదుపాయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. జిల్లాతో పాటు ఇతర జిల్లా నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపించాలని సూచించారు. స్వామివారి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా లైవ్ టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలని అన్నారు. ఫైర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఇల్లందకుంట దేవస్థానం అతి పెద్దదని అన్నారు. ఈసారి సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి భక్తుడికి భోజనం, తాగునీరు అందిస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఉత్సవాల కోసం 6 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు వెయ్యి వాహనాలు పార్కింగ్ చేయవచ్చని అన్నారు. సీసీ కెమెరాలతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫోల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రమేష్, ఏసీపి శ్రీనివాస్, ఆలయ ఈవో సుధాకర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**

సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని బుధవారం సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో, సంబంధిత అధికారులతో కలిసి రివ్యూ మీటింగ్ లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ముందు వచ్చిన రైతులకు ముందుగానే తూకం నిర్వహించాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు. ప్రభుత్వం నుంచి రైస్ మిల్లులకు ఎటువంటి పెండింగ్ అంశాలు లేకుండా సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో ఎక్కడా కోతలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల లోగా రైతు ఖాతాల్లో డబ్బులు జమచేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాలిందిని, డి.సి.ఓ. శ్రీ మాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

